క్లుప్తంగా

మహిళా వాలీబాల్ పోటీలు ప్రారంభం



మహిళా వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

గోపాలపురం: మండలంలోని వేళ్లచింతలగూడెంలో నిర్వహిస్తున్న మహిళా వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆ గ్రామంలోని కోదండరామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల నిర్వాహకుడైన రంగారావు మధు ఫౌండేషన్ చైర్మన్ ఘంటా మధుకృష్ణను ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు పిన్నమనేని చినబాబు, దుగ్గిరాల రమేష్‌బాబు, కొర్లపాటి రాము, సర్పంచ్ గోళ్ల కుమార్, పీతల రవీంద్ర పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పెరవలి: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఖండవల్లి, మల్లేశ్వరం ఫీడర్లపై ఉన్న గ్రామాలకు మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తామని ఆ శాఖ డీఈ బి.వీరభద్రరావు సోమవారం తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కోసం ఈ రెండు ఫీడర్ల పరిధిలోని ముక్కామల, ఖండవల్లి, నల్లాకులవారిపాలెం, మల్లేశ్వరం, అన్నవరప్పాడు, పిట్టల వేమవరం, కాపవరం గ్రామాల్లో సరఫరాను నిలిపి వేస్తామని ఆయన వివరించారు.

రేపు ఉమ్మడి జిల్లా జూనియర్స్ కబడ్డీ జట్ల ఎంపిక

నల్లజర్ల: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జూనియర్స్ బాలుర, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు ఈనెల 10న తణుకు మండలం మండపాక గ్రామంలో జరుగుతాయని కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.శ్రీకాంత్, అధ్యక్షుడు కవురు శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఎంపిక పోటీలు మొదలవుతాయన్నారు. ఆసక్తి గల బాలబాలికలు తమ 10వ తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో వచ్చి ఉదయం 9 గంటల లోగా రిపోర్టు చేయాలన్నారు. బాలురు 70 కిలోలు, బాలికలు 65 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని, 2004 ఫిబ్రవరి తర్వాత పుట్టినవారై ఉండాలని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 94913 33906, 98424 96117 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రేపు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

నిడదవోలు: ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక ఆర్టీసీ డిపోలో ఈనెల 10వ తేదీ ఉదయం 11 నుంచి 12 గంటల వరకూ డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తామని డిపో మేనేజర్ కె.శ్రీరామ్‌కుమార్ సోమవారం తెలిపారు. బస్ సర్వీసులు, సందేహాలు, సూచనలు, అభిప్రాయాలను 91009 54632, 73829 05787 అనే నంబర్లకు తెలియజేయాలని ఆయన కోరారు.

'మానవత' ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నల్లజర్ల: మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆ సంస్థ నియంత్రణ కమిటీ జిల్లా చైర్మన్ కండెపు వెంకట సూర్యనారాయణ ప్రారంభించారు. తాడేపల్లిగూడెం వైష్ణవి హాస్పిటల్స్ వైద్య నిపుణులు ఈ శిబిరంలో సుమారు 200 మంది రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో శైలజ (గైనకాలజీ), అనూష (ఈఎన్‌టీ), రూపేష్ (జనరల్ మెడిసిన్), శివరామరెడ్డి (ఆర్థో), వెంకట్రావు (జనరల్)లు రోగులకు సేవలు అందించారు. ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైష్ణవి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కొసనుగొండ బాలకృష్ణను మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో మానవత సంస్థ మండల చైర్మన్ బోగవల్లి వెంకట సుబ్బారావు, అధ్యక్షుడు ఐడీవీ అప్పారావు, గుర్తికొండ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

నిడదవోలు: సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం శ్రీవాసవీ ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాయిపేటలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంఘాధ్యక్షుడు కేదారిశెట్టి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ పోటీల్లో 80 మంది మహిళలు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నాలుగు కన్సొలేషన్ బహుమతులు కూడా అందజేశారు. కేదారిశెట్టి వెంకటేశ్వరరావు, కేదారిశెట్టి నెహ్రూ, వలివేటి సుబ్బారావు, కౌన్సిలర్లు కొత్తపల్లి సుప్రియ, మొదలవలస నాగమణి, సంఘ సభ్యులు కేదారిశెట్టి పద్మిని, కేదారిశెట్టి సునీత పాల్గొన్నారు.

కొవ్వూరు: లయన్స్ క్లబ్, సర్వారాయ షుగర్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని హైస్కూల్ విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మునిసిపల్ హైస్కూల్, సంస్కృత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కలగర వెంకట్రావు, కార్యదర్శి పెనుమాక జయరాజు, బి.రత్నకుమారి, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు ఆర్.పద్మశ్రీ, గోవర్ధనం శ్రీనివాసమూర్తి, కౌన్సిలర్ పి.నీలిమ చేతుల మీదుగా విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

పింఛన్లు మూడు రెట్లు పెంచాం

- హోం మంత్రి తానేటి వనిత
- దొమ్మేరులో కొత్తగా మంజూరైన, పెంచిన పింఛన్ల పంపిణీ



దొమ్మేరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: దేశంలోని మరే రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికులకు పింఛన్లు పంపిణీ చేస్తూ, పింఛనుగా అధిక మొత్తం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. కొవ్వూరు మండల స్థాయి వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం దొమ్మేరులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి వనిత మాట్లాడుతూ పింఛను సొమ్మును విడతల వారీగా రూ.3 వేలకు పెంచుతామని పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను అధికారం చేపట్టాక ఆయన నెరవేర్చారన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, మేనిఫెస్టోను అధికారం చేపట్టాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 99.9 శాతం ఇప్పటికే అమలు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సంక్షేమ పథకాలను ప్రజల చెంతకే చేర్చారన్నారు. 2014–19 టీడీపీ ప్రభుత్వం పింఛను కోసం నెలకు రూ.400 కోట్లు వెచ్చిస్తే ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.1,968 కోట్లు అందిస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వం కంటే మూడు రెట్లు అధికంగా పింఛన్లు అందిస్తున్నామన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో కొత్తగా 620 మందికి ఈ నెల నుంచి పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా 32,298 మందికి ప్రతి నెలా రూ.9,48,32,500 పింఛన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. పిల్లల చదువు కోసం అమ్మ ఒడి, ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, మహిళలకు చేయూత, ఆసరా, కాపు నేస్తం, అగ్రవర్ణాల్లోని పేదలకు ఈబీసీ నేస్తం వంటి ఎన్నో బృహత్తర పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, కొవ్వూరు నియోజకవర్గంలో తనను ఆశీర్వదించాలని మంత్రి వనిత కోరారు. అనంతరం కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు, పెరిగిన పింఛను సొమ్మును మంత్రి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాకర్ల నారాయుడు, దొమ్మేరు సర్పంచ్ తానేటి కుమారి, సొసైటీ మాజీ అధ్యక్షుడు ముదునూరి నాగరాజు, స్థానిక నాయకులు బొల్లిన సతీష్, కొమ్మన మణిబాబు, పేరిచెర్ల బోసురాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, తోట రామకృష్ణ, ఎంపీడీవో కె.సుశీల, వెంపాటి సురేష్, దేగపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తోబుట్టువులకు సొంతిల్లు జగన్ కానుక

- హోం మంత్రి తానేటి వనిత
- తాళ్లపూడి మండలంలో 231 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ
- దీర్ఘకాలంగా నివాసం ఉంటున్న మరో 35 మందికి హక్కు పత్రాల జారీ



లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలు అందజేస్తున్న హోం మంత్రి తానేటి వనిత

తాళ్లపూడి: ఇంటి స్థలం, ఇల్లు అక్కచెల్లెళ్లకు జగనన్న ఇచ్చిన పుట్టింటి కానుకని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. తొంభై రోజుల కార్యక్రమంలో భాగంగా రెండో విడత మండలంలోని 231 మందికి ఇంటి స్థలాల పట్టాలను మంత్రి వనిత చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. తాళ్లపూడిలోని సాలన దమయంతి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. అలాగే దీర్ఘకాలంగా పాకలు వేసుకుని జీవిస్తున్న మండలంలోని మరో 35 మందికి వారి నివాస స్థలాలపై మంత్రి హక్కు పట్టాలు అందజేశారు. స్థలాల పట్టాలు పొందిన వారు అన్నదేవరపేటలో 80, బల్లిపాడులో 28, పెద్దేవంలో 18, రావురుపాడులో 57, తిరుగుడుమెట్టలో 48 మంది ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీ లేఖ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, నాయకులు తోట రామకృష్ణ, సిద్ధంశెట్టి కృష్ణ, వల్లభొట్ల శ్రీనివాస్, పోశిన శ్రీకృష్ణదేవరాయులు, దమయంతి, పంచాయతీ సర్పంచులు కొమ్మిరెడ్డి పరశురామారావు, ఎలిసే సుధారాణి, తిగిరిపల్లి వెంకటరావు, తహసీల్దార్ టి. రాధిక, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. కాగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా పెద్దేవం జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు హోం మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లా వెళ్లి పింఛను అందజేత



శ్రీకాకుళం జిల్లా పిరవాడ వెళ్లి రాధాకృష్ణకు పింఛను సొమ్ము అందిస్తున్న వలంటీర్ దుర్గాభవాని

ఉండ్రాజవరం: స్థానిక సచివాలయం–2 పరిధిలో నివసించే సావ్వాది రాధాకృష్ణ అనే పింఛను దారుడు సుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వృద్ధు పడడంతో అతడి కాలి వేలొకటి వైద్యులు శస్త్ర చికిత్స చేసి తొలగించారు. ప్రస్తుతం రాధాకృష్ణ శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం పిరవాడ గ్రామంలోని తన కుమార్తె ఇంటి వద్ద ఉంటూ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సంబంధిత వలంటీర్ అడ్డగర్ల దుర్గాభవాని సోమవారం శ్రీకాకుళం జిల్లా లోని ఆ గ్రామానికి వెళ్లి రాధాకృష్ణకు పింఛను అందజేశారు. దుర్గాభవానిని నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, సర్పంచ్ మెండే వెంకట్రావు తదితరులు అభినందించారు.



జగన్నాథపురం వెళ్లి కొండలరావుకు పింఛను అందిస్తున్న వలంటీర్ రేఖా సుధారాణి

జగన్నాథపురం వెళ్లి..

నల్లజర్ల: మండలంలోని అనంతపల్లికి చెందిన వృద్ధుడు కరుటూరి కొండలరావు అనారోగ్యంతో బాధపడుతూ ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం, జగన్నాథపురంలోని తన కుమార్తె ఇంట్లో ఉంటున్నాడు. అనంతపల్లి సచివాలయం–2 వలంటీర్ రేఖా సుధారాణి సోమవారం జగన్నాథపురం వెళ్లి ఆయనకు పింఛన్ అందించింది. వలంటీర్ సేవలను పలువురు అభినందించారు.

బాబు హామీపై ఆటో డ్రైవర్ల ఆందోళన



అనంతపల్లిలో ఆందోళన చేస్తున్న ఆటో డ్రైవర్లు



అన్నవరప్పాడులో నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

- అనంతపల్లిలో ఒక రోజు దీక్ష
- అన్నవరప్పాడులో రోడ్డుపై నిరసన

నల్లజర్ల: రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామంటూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాన్ని వ్యతిరేకిస్తూ ఆటో డ్రైవర్లు ఆందోళనకు దిగారు. తమ ఉపాధి దెబ్బతినేలా ఉన్న ఈ హామీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అనంతపల్లి సెంటర్లో ఆటో డ్రైవర్ల సోమవారం ఒక రోజు దీక్ష చేశారు. విజేత ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు అరేపల్లి రమేష్, కార్యదర్శి పీనుగ శ్రీను ఆధ్వర్యంలో దాదాపు 50 మంది ఆటో డ్రైవర్లు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఆటోల్లో ప్రయాణించేది 70 శాతం మహిళలేనని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అంటే వారంతా బస్సులనే ఆశ్రయిస్తారన్నారు. దీనిపై చంద్రబాబు పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.

అన్నవరప్పాడులో..

పెరవలి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ హామీని వ్యతిరేకిస్తూ అన్నవరప్పాడులో సోమవారం ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. సుమారు 50 మంది డ్రైవర్లు తమ ఆటో సర్వీసులను నిలిపివేసి రోడ్డుపై నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు యదగం గంగాధర్, రాము, బాలాజీ మాట్లాడుతూ జిల్లా యూనియన్ పిలుపు మేరకు తాము ఆందోళన నిర్వహించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉచితం అంటూ రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు అమలైతే లక్షలాది ఆటో డ్రైవర్ల కుటుంబాలు వీధిన పడతాయన్నారు.

గోపాలపురం: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామంటూ చంద్రబాబు ఇచ్చిన హామీని వ్యతిరేకిస్తూ మండలంలోని దొండపూడి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలు నిలిపి వేసి నిరసన తెలిపారు. పానుమాటి రాజేష్, కె. పద్మారావు, తెలే వెంకటేశ్వరరావు, కె రాజేష్, కొలుకుల వెంకటేశు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఖండవల్లిలో కళ్లజోళ్లు, పింఛన్ల పంపిణీ

పెరవలి: మండలంలోని ఖండవల్లి గ్రామంలో గతంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 34 మందికి కళ్లజోళ్లు అవసరమైన నేత్ర వైద్యులు నిర్ధారించారు. వారందరికీ ప్రభుత్వం ఇప్పుడు కళ్లజోళ్లు సమకూర్చింది. సోమవారం ఆ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ చేతుల మీదుగా 34 మందికీ ఉచితంగా కళ్లజోళ్లు అందించారు. అలాగే ఖండవల్లి గ్రామంలో కొత్తగా 36 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాగు, చిన్నబాబు, కంద వెంకన్న, కృష్ణ, జగదీష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

నిడదవోలు: రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఇందిరానగర్‌లోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు, అడపా సూర్యచంద్రరావు, ఖండవిల్లి గోపాలస్వామి, పొన్న సుబ్రహ్మణ్యం, గొన్నబత్తుల రామారావు, పొలదాసు శ్రీనివాసరావు, గోపిరెడ్డి శ్రీనివాసు, గుంటిపల్లి శివ కుమార్, కాళ్ళ రాంబాబులు పాల్గొన్నారు.

ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు..

కొవ్వూరు: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా మండలంలోని దొమ్మేరు పరిసర ప్రాంతాలకు చెందిన 36 మందికి సోమవారం ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. దొమ్మేరులోని సత్య సుధ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో డీలర్ పీవీకేఎన్ సురేంద్ర, కేవీజీ రంగారావు చేతుల మీదుగా మహిళలకు గ్యాస్ కనెక్షన్లను అందజేశారు. ఈ పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ స్టవ్, సిలిండర్, ట్యూబ్ అందించారు. గుత్తుల సత్యనారాయణ, వెలివేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు..

కొవ్వూరు: మండలంలోని దర్శిపర్రు జెడ్పీ హైస్కూల్లో పని చేస్తున్న ఉపాధ్యాయిని తొర్లపాటి విజయలక్ష్మి తన భర్త కొయ్య వెంకట్రావు జ్ఞాపకార్థం సోమవారం ఆ పాఠశాలలోని 85 మంది విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. పంచాయతీ సర్పంచ్ నేరేడుమిల్లి నాగమణి చేతుల మీదుగా ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ చదివే విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు కె.జయ ఆదిలక్ష్మి, కొయ్యల ప్రసాద్, పేరెంట్స్ కమిటీ వైస్‌పర్సన్ చిడిపి నాగమణి పాల్గొన్నారు.

147 మంది బైండోవర్

నిడదవోలు రూరల్: సంక్రాంతి పండగ రోజుల్లో కోడి పందేలు, జూదాలు నిర్వహించకుండా చేపట్టిన ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటి వరకూ నిడదవోలు మండలం, పట్టణ పరిధిలో 147 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు తహసీల్దార్ ఎం.గంగరాజు తెలిపారు. బైండోవర్ చేసిన వ్యక్తులకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గంగరాజు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, ఇతర జూదాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా రెవెన్యూ, పోలీసు శాఖకు ఆదేశాలు అందాయని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్ అనిల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవరపల్లి మండలంలో 16 మంది..

దేవరపల్లి: వివిధ కేసుల్లో పాత నేరస్తులైన మండలంలోని 16 మందిని పోలీసులు సోమవారం స్థానిక తహసీల్దార్ కోర్టులో హాజరు పరిచారు. పేకాట, కోడిపందేల కేసుల్లో 2019లో వీరిని బైండోవర్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఒక్కొక్కరికీ రూ.1 లక్ష పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసినట్టు తహసీల్దార్ ఎం.రామకృష్ణ తెలిపారు.

यूनियन बैंक Union Bank of India | Andhra | Corporation

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ [illegible] దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకోబడినవి. వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.25.01.2024 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలపబడినవి.

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్: 08816-234189

1) ఋణగ్రహీత: [illegible]. హామీదారు: శ్రీ విమ్మల శ్రీ రాధాకృష్ణ, తండ్రి. [illegible] రావు, ఫ్లాట్ నెం.305, బ్లాక్ నెం.2, [illegible] రెసిడెన్సీ, [illegible], భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం: రూ.27,98,900.33 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: ఆం.ప్ర-534201, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, గునుపూడి, డి.నెం.9-1-2 వద్ద గల ఆర్.ఎస్.నెం.203/2, 203/5, 203/6 మరియు 204/2 లోని మొత్తం విస్తీర్ణం ఎకరా 1.66 సెంట్లలోని 40 చ.గ.ల విస్తీర్ణంతో [illegible] ఫ్లాట్ నెం.305 [illegible]. ఫ్లాట్ నెం.305 యొక్క హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.306, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.
రిజర్వు ధర: రూ.25,82,000/- ధరావత్తు: రూ.2,58,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.26,000/-

2) ఋణగ్రహీత: శ్రీ మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, భర్త: మంతెన [illegible], డి.నెం.6-93/2, [illegible] గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, ప.గో.జిల్లా, ఆం.ప్ర. హామీదారుడు: శ్రీ మంతెన [illegible], తండ్రి: మంతెన [illegible], డి.నెం.6-93/2, [illegible] గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, ప.గో.జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం: రూ.20,31,570.00/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: ఆం.ప్ర., ప.గో.జిల్లా, ద్వారకాతిరుమల మండలం, [illegible] గ్రామం వద్ద ప్లాట్ నెం.39 క్రింద ఆర్.ఎస్.నెం.4/2ఎ1, 4/2ఎ2, 4/2ఎ3, 4/2ఎ4, 4/2ఎ5, 4/2ఎ6, 4/2ఎ7, 4/2ఎ8, 4/2ఎ9, 4/2ఎ10, 4/2ఎ11, 4/2ఎ12, 4/2ఎ13, 4/2ఎ14, 4/2ఎ15, 4/2ఎ16, 4/2బి, 4/2బి1, 4/2బి2, 4/2బి3, 4/2బి4, 4/2బి5, 4/2బి6, డి.ఎల్.పి.నెం.126/2013/ఆర్‌లో 220చ.గ.ల ఆస్తి శ్రీ మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, తండ్రి: సత్యనారాయణ రాజు [illegible] గారి పేరున ఉన్నది. హద్దులు: ఉత్తరం: ప్లాటు నెం.40, దక్షిణం: ప్లాటు నెం.38, తూర్పు: 33 అ.లు వెడల్పు రోడ్డు, పడమర: ప్లాటు నెం.22.
రిజర్వు ధర: రూ.8,41,000/- ధరావత్తు: రూ.84,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.9,000/-

3) ఋణగ్రహీత: శ్రీ [illegible] సందీప్, తండ్రి: ఉదయ భాస్కర్ రావు, డి.నెం.1-98, [illegible] గ్రామం, [illegible], పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. హామీదారు: శ్రీ [illegible] వెంకట నరేష్, తండ్రి: [illegible] రావు, డి.నెం.3-8, రామాలయం దగ్గర, [illegible] గ్రామం, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం: రూ.21,97,828.52/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: ఆం.ప్ర, తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, [illegible] రెవెన్యూ గ్రామం, [illegible] గ్రామం, ఆర్ఎస్ నెం.[illegible]లో ప్లాటు నెం.214 & 215 నందు 388.66 చ.గ.ల స్థలం యావత్తు ఆస్తి శ్రీ [illegible] సందీప్, తండ్రి: ఉదయ భాస్కర్ రావు గారి పేరున ఉన్నది. ప్లాటు నెం.214 నందు 194.33 చ.గ.లు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.215, దక్షిణం: ప్లాటు నెం.198, పడమర: ప్లాటు నెం.213, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు గల రోడ్. ప్లాటు నెం.215 నందు 194.33 చ.గ.లు హద్దులు: తూర్పు: ప్లాటు నెం.216, దక్షిణం: ప్లాటు నెం.197, పడమర: ప్లాటు నెం.214, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు గల రోడ్.
రిజర్వు ధర: రూ.9,36,000/- ధరావత్తు: రూ.93,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

భీమవరం UBI బ్రాంచ్ (49620) — ఫోన్: 08816-223584, 229203

4) ఋణగ్రహీత: శ్రీమతి ద్వారంపూడి రాధ, భర్త: శ్రీనివాస రెడ్డి, డి.నెం.17/3/25, 3వ అంతస్తు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ విగ్రహం దగ్గర, భీమవరం-534201. హామీదారులు: శ్రీ ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి, తండ్రి: నాగిరెడ్డి, డి.నెం.17/3/25, 3వ అంతస్తు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ విగ్రహం దగ్గర, భీమవరం-534201. బకాయి మొత్తం: రూ.38,40,562.30 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: పశ్చిమగోదావరి జిల్లా, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, అత్తిలి మండలం, కంచుమర్రు గ్రామం, ఆర్ఎస్ నెం.173/24లో ఉన్న మొత్తం 720 చ.గ.లలో 702 చ.గ.లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి ద్వారంపూడి రాధ, భర్త: శ్రీనివాస రెడ్డి గారి పేరున గలదు హద్దులు: తూర్పు: [illegible] జగన్నాథరాజు మరియు రామ కృష్ణ రాజు సోదరులకు చెందిన ఆస్తి, పడమర: [illegible] & [illegible] గార్ల ఆస్తి, ఉత్తరం: రోడ్, దక్షిణం: [illegible] రాజు గార్ల ఆస్తి.
రిజర్వు ధర: రూ.32,21,000/- ధరావత్తు: రూ.3,22,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.33,000/-

5) ఋణగ్రహీత: శ్రీ [illegible] సుబ్రహ్మణ్యం, తండ్రి: రామమూర్తి, డి.నెం.19-1-119/1, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, చినమామిడిపల్లి, నరసాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు: శ్రీమతి కటకంశెట్టి ధాయ దేవి, డి.నెం.8-3-2, నరసింహ మూర్తి వీధి, వార్డు నెం.12, నర్సాపురం - 534275, పశ్చిమ గోదావరి జిల్లా. బకాయి మొత్తం: రూ.29,82,174/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం టౌన్, [illegible] రోడ్, [illegible]పేట, [illegible] నరసింహమూర్తి వీధి, డి.నెం. 8-3-1 వద్ద ఉన్న 96.2 చ.గ.లు (9.80 చ.గ.లు + 86.30 చ.గ.లు) రెసిడెన్షియల్ ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ కటకంశెట్టి ధాయ దేవి గారి పేరున ఉన్నది. 9.8 చ.గ.ల విస్తీర్ణం నకు హద్దులు: [illegible]. 86.36 చ.గ.ల విస్తీర్ణం నకు హద్దులు: [illegible].
రిజర్వు ధర: రూ.34,60,000/- ధరావత్తు: రూ.3,46,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.35,000/-

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్: 08814-224482

6) ఋణగ్రహీత పేరు: శ్రీ [illegible] శివరామ్, తండ్రి: మాధవ వెంకట సత్యనారాయణ, 2-91, [illegible] గ్రామం, పాలకొల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు: శ్రీ [illegible] స్వామి, తండ్రి: సుబ్బారావు, 2-203, [illegible] రోడ్, [illegible], నరసాపురం - 534275. బకాయి మొత్తం: రూ.1,03,58,057.73 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: పాలకొల్లు, [illegible] వారి వీధి, డి.నెం.31-3-16 దగ్గరలో గల, ఆర్.ఎస్.నెం.210 లోని మొత్తము 345.5.480 చ.గ.లు విస్తీర్ణంతో ఉన్న ఖాళీ స్థలము [illegible] శివరామ్ పేరున ఉన్న ఆస్తి హద్దులు: [illegible].
రిజర్వు ధర: రూ.62,66,000/- ధరావత్తు: రూ.6,26,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.63,000/-

7) ఋణగ్రహీత: శ్రీ [illegible] వెంకట సుబ్బయ్య, తండ్రి: [illegible] కృష్ణమూర్తి, ఇంటి నెం.7-40, బాలాజీరావు పేట, ఆంజనేయస్వామి గుడి దగ్గర, ఉండి, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534199. హామీదారులు: 1) శ్రీ [illegible] భాను భాస్కర రావు, తండ్రి: [illegible], 3-26/1, [illegible] పేట, రామాలయం దగ్గర, ఉండి మండలం, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా-534199, 2) శ్రీమతి [illegible] భాగ్య లక్ష్మి, భర్త: వెంకట సుబ్బయ్య, ఇంటి నెం.7-40, బాలాజీ రావు పేట, ఆంజనేయస్వామి గుడి దగ్గర, ఉండి, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534199. బకాయి మొత్తం: రూ.71,29,660.91 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: ఐటమ్ నెం.1: పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, ఉండి గ్రామ పంచాయితీ & గ్రామము, డి.నెం.5-127, 5-149 సమీపంలో, ఆర్.యస్.నెం.699/3ఎ1 లో 96 చ.గ.లు విస్తీర్ణం గల ఓపెన్ ప్లాటు ఆస్తి [illegible].
రిజర్వు ధర: రూ.11,66,000/- ధరావత్తు: రూ.1,16,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.12,000/-
ఐటమ్ నెం.2: పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, ఉండి గ్రామ పంచాయితీ & గ్రామము వద్దగల డి.నెం.8-29, 8-44/2 (పాత), 8-54 (కొత్త)తో గల (55 చ.గ.లు + 40.50 చ.గ.లు + 16.00 చ.గ.లు) మొత్తము 111.5 చ.గ.లు విస్తీర్ణంతో ఉన్న [illegible] నివాస యోగ్యమైన భవనము [illegible].
రిజర్వు ధర: రూ.16,51,000/- ధరావత్తు: రూ.1,65,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.17,000/-

8) ఋణగ్రహీత: శ్రీ [illegible], తండ్రి: [illegible] సుబ్బారావు, డి.నెం.15-10-10, [illegible]నగర్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350. హామీదారులు: శ్రీ [illegible], భర్త: వెంకట రామకృష్ణ, డి.నెం.8-12, [illegible], పెనుగొండ మండలం, సిద్ధాంతం, పశ్చిమ గోదావరి జిల్లా-534326. బకాయి మొత్తం: రూ.63,55,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం [illegible] మండలం [illegible] రెవెన్యూ గ్రామము, [illegible] ఆర్ఎస్ నెం.310 వద్దగల మొత్తము ఎ 1.23 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు ఆర్ఎస్ నెం.309/1 వద్దగల ఎ 0.01 సెంట్లు భూమి [illegible] 1862/2014 (ఎస్‌డిటి) తేది.24.11.2014. [illegible]. ఆస్తి -1 నివాసయోగ్యమైన ప్లాటు నెం.1 యొక్క విస్తీర్ణం 299.48 చ.గ.లు [illegible]. ఆస్తి -2 నివాసయోగ్యమైన ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 220.48 చ.గ.లు [illegible]. ఆస్తి -3 నివాసయోగ్యమైన ప్లాటు నెం.3 యొక్క విస్తీర్ణం 169.87 చ.గ.లు [illegible]. ఆస్తి -4 నివాసయోగ్యమైన ప్లాటు నెం.4 యొక్క విస్తీర్ణం 271.77 చ.గ.లు [illegible]. ఈ పై హద్దుల మధ్య మొత్తం 961.60 చ.గ.లు ఆస్తి నెం-1 నుండి ఆస్తి -4 వరకు అన్ని అనుభుక్త హక్కులతో.
రిజర్వు ధర: రూ.36,78,000/- ధరావత్తు: రూ.3,67,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.37,000/-

ఎడ్ల బజార్ బ్రాంచ్ - 27531 — ఫోన్: 08814-222712

9) ఋణగ్రహీత పేరు: శ్రీమతి పులపర్తి [illegible], భర్త. శ్రీ పి. వెంకటేశ్వర రావు, ఇ.నెం.2-55, స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్డు, సీతారామపురం సౌత్, నర్సాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534280. సహ-ఋణగ్రహీత పేరు: శ్రీ పులపర్తి వెంకటేశ్వర రావు, తండ్రి. రామకృష్ణ, ఇ.నెం.2-55, స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్డు, సీతారామపురం సౌత్, నర్సాపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర-534280. హామీదారు పేరు: శ్రీ [illegible] నాగేశ్వర రావు, తండ్రి. [illegible] నారాయణ, ఇ.నెం.4-81-1, [illegible] నగర్, [illegible]పాలెం, [illegible], పశ్చిమ గోదావరి జిల్లా-534280. బకాయి మొత్తం: రూ.16,66,475/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు: పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం మండలం, సీతారామపురం గ్రామం, డి.నెం.1-39 దగ్గర, ఆర్.ఎస్.నెం.238 వద్ద గల 397 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ పులపర్తి వెంకటేశ్వర రావు గారి పేరున కలదు. హద్దులు: [illegible].
రిజర్వు ధర: రూ.15,30,000/- ధరావత్తు: రూ.1,53,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.16,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 25.01.2024 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తరువాతి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ప్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 08.01.2024, ప్రదేశం: భీమవరం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా